# జేఎన్‌టీయూలో డైమండ్ జూబ్లీ, గ్లోబల్ అలుమ్ని వేడుకలు 21, 22 తేదీల్లో

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ డైమండ్ జూబ్లీ, గ్లోబల్ అలుమ్ని వేడుకలు ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. వి. నరసింహారెడ్డి, వర్సిటీ అలుమ్ని డైరెక్టర్ డాక్టర్ పి. భ్రమర తెలిపారు. మొదటిరోజు ఉదయం 10 గంటలకు జేఎన్ ఆడిటోరియంలో జరిగే వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. రెండోరోజు వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారని వివరించారు.